క్లుప్తంగా

ఎమ్మెల్యే బుర్రాను కలిసిన ఆర్డీఓ

కనిగిరి రూరల్: నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కనిగిరి ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ శనివారం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుర్రా, ఆర్డీఓలు పలు అంశాల పై చర్చించారు.

నేడు ఎస్సీల ఆత్మీయ సదస్సు

టంగుటూరు: నియోజకవర్గస్థాయి ఎస్సీల ఆత్మీయ సదస్సు ఆదివారం పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పార్టీ ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎస్సీ నాయకులు, పార్టీ మండల అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు హాజరు కావాలని కోరారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

కనిగిరి రూరల్: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. సమస్య– పరిష్కారం కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 13వ వార్డులో పర్యటించారు. వార్డుల్లో తక్షణ చర్యగా కచ్చా కాలువ నిర్మాణాలు, పిచ్చి చెట్ల తొలగింపు, ప్రధాన కాలువల్లో పరిశుభ్రత కార్యక్రమాలను స్పెషల్ డ్రైవ్ ద్వార చేపట్టాలని ఇన్‌చార్జి శానటరీ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులను ఆదేశించారు. కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన ఖాలక్, స్థానిక నాయకులు ఎస్‌కే నాయబ్ రసూల్, వినోద్, మన్సూర్ పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే లక్ష్యం

పొన్నలూరు: మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక రామాలయం సెంటర్‌లో శనివారం డ్వాక్రా మహిళలకు సుస్థిర జీవనోపాధి, మహిళా ఆర్థికాభివృద్ధిపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ వెంకటేశ్వర్లు జగనన్న చేయూత, చేదోడు వంటి పథకాలను అమలు చేసి పేద మహిళల ఆర్థిక ప్రగతికి బాటలు వేశారన్నారు. ప్రస్తుతం జగనన్న బడుగు వికాసం ద్వారా ఎస్సీ, ఎస్టీలకు 45 శాతం, పీఎంఈజీపీఎం ద్వారా 35 శాతం రాయితీతో రూ.10 లక్షల వరకు ఎలాంటి హామీ లేకుండా బ్యాంకులు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నారన్నారు. మహిళలు యూనిట్లు స్థాపన కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



పథకాల లబ్ధి బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అర్హతే ప్రామాణికంగా, పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరకీ సంక్షేమ పథకాలు అందచేస్తున్నట్లు ఎమ్మెల్యే, ఎన్జీ రంగా వర్శిటీ బోర్డు మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పీసీపల్లి మండలంలోని గుంటుపల్లి సచివాలయం పరిధిలో శనివారం రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ఎమ్మెల్యే బుర్రా మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో లబ్ధి జరుగుతున్నట్లు చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన చేస్తున్న సీఎం వైస్ జగన్ మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికలో అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బుర్రా ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షే పథకాల లబ్ధిని వివరించారు. సర్పంచ్ శేషం పేరమ్మ, నరాల తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు జి.బొర్రారెడ్డి, బొగాల మాలకొండారెడ్డి, పోలు జయరాంరెడ్డి, ఓంకార్ రెడ్డి, శీలం సుదర్శన్, గవిరెడ్డి మాలకొండారెడ్డి, మంచాల మాలకొండారెడ్డి, ఏ. కుమారి, యారవ నర్సింహ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయం

● వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు



రోగులకు మందులు అందజేస్తున్న వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: ప్రజల ఆరోగ్య రక్షణే ప్రభుత్వ ధ్యేయమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. మండలంలోని సూరారెడ్డిపాలెం సచివాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షకు వరికూటితో పాడు అడిషనల్ డీఎంహెచ్‌ఓ భగరీధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరికూటి మాట్లాడుతూ సీఎం జగనన్న జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ముందుకే వైద్య సేవలు తీసుకొచ్చారన్నారు, శస్త్రచికిత్సలు అవసరమైతే ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేటు ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించి, ప్రజలకు 175 రకాల మందులను పేదలకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నారన్నారు. శిబిరంలో 309 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. తహసీల్దార్ సంజీవరావు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, వాసేపల్లిపాడు సర్పంచ్ నీలి సుబ్బారావు, ఎంపీపీ పి. కోటేశ్వరమ్మ, నాయకులు లింగంగుంట రవిబాబు, శ్రీను, బాబురావు, తక్కెలపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

జరుగుమల్లి: మండలంలోని పైడిపాడులో పేకాట శిబిరంపై దాడి చేసి ఐదుగురు జూదరులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.10,760 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ ఎస్సై దయాకర్ తెలిపారు.

ఈ-క్రాప్ జాబితాను సరిచూసుకోండి

కొండపి(సింగరాయకొండ): ఆర్‌బీకేల్లో ఖరీఫ్‌లో ఈ క్రాప్ నమోదు వివరాలను ప్రదర్శిస్తున్నారని, ఈ జాబితాలో తప్పులు ఉంటే సరి చేసుకోవాలని సింగరాయకొండ ఏడీఏ నిర్మలకుమారి తెలిపారు. కొండపి మండల కేంద్రంలోని ఆర్‌బీకె-1 లో ఈ క్రాప్ నమోదు జాబితాను శనివారం ప్రదర్శించారు. ఏడీఏ నిర్మలకుమారి మాట్లాడుతూ ఈ జాబితాను ఈనెల 29వ తేదీ వరకు ప్రదర్శిస్తారని ఈ జాబితాను పరిశీలించి తప్పులు ఉంటే తెలియజేయాలన్నారు. తుది జాబితాను నవంబర్ 1వ తేదీ ప్రదర్శిస్తామన్నారు.

పంటల పరిశీలన

మద్దిపూడి: మండలంలోని పన్నూరులో రైతులు సాగుచేసిన పంటలను వ్యవసాయాధికారులు శనివారం పరిశీలించారు. జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణకు వ్యవసాయాధికారులు శైలజారాణి, వెంకట శేషమ్మలు హాజరైయ్యారు. వివిధ పంటల్లో చేపట్టాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులు, విత్తన శుద్ధి, జీవన ఎరువులు, పచ్చిరొట్టి ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు. వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

పామూరు: మండలంలోని వీరభద్రాపురం ఎస్సీ కాలనీలో రూ.10 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఎంపీపీ గంగసాని లక్ష్మి, సింగిల్‌విండో చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ పిడికిటి సుబ్బరత్తమ్మ, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణాలు కాపాడవచ్చు



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఐ పాండురంగారావు

కొండపి(సింగరాయకొండ): రక్తదానంతో ప్రజల ప్రాణాలు కాపాడవచ్చని, దానాల్లో రక్తదానం గొప్ప దానమని సీఐ పాండురంగారావు అన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో 50 మంది రక్తదానం చేశారు. రక్తదాతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. మద్దిపూడి, పొన్నలూరు ఎస్సైలు శివబసవరాజు, డి. రాజారావు, రిమ్స్ డాక్టర్లు, సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పాకల విద్యార్థులు



రాష్ట్రస్థాయి జట్టుకు పాకల ఉన్నత పాఠశాల విద్యార్థులు

సింగరాయకొండ: రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఐదుగురు పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీవీఎస్ ప్రసాద్ తెలిపారు. అండర్-14 బాలుర విభాగంలో వాయిల ప్రశాంత్, అండర్-17 బాలికల విభాగంలో కె.త్రిగుణ, కె.సిపోరా, అండర్-19 బాలికల విభాగంలో కె.నందిని, సీహెచ్ బ్లెస్సీ అమూల్య ఎంపికయ్యారని వివరించారు. నవంబరు 4వ నుంచి 6వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారని పీడీ పి.హజరత్తయ్య తెలిపారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి హేయమైన చర్య

సింగరాయకొండ: ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేయడాన్ని ఏపీఎస్ ఆర్టీసీ నెల్లూరు జోన్ చైర్మన్ బత్తుల సుప్రజరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. డ్రైవర్‌పై అనుచితంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ సీహెచ్ ద్వారకాతిరుమలరావు దృష్టికి తీసుకువెళ్లి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరానన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

కనిగిరి రూరల్: ఓటర ముసాయిదా జాబితాను అధికారులు విడుదల చేశారు. కనిగిరి నియోజకవర్గంలోని మున్సిపాలిటీతో పాటు, ఆరు మండలాల్లో 2,32,795 ఓట్లు ఉన్నట్లు అధికారు వెల్లడించారు. అందులో పురషుల ఓట్లు 1,17,913, మహిళల ఓట్లు 1, 14, 864, థర్డ్ జండర్ ఓట్లు 18 ఉన్నాయి.

మండలాల వారీగా ఓటర్ల వివరాలు

మండలం	పోలింగ్ స్టేషన్లు	పురుషుల ఓట్లు	మహిళల ఓట్లు	థర్డ్ జండర్ ఓట్లు	మొత్తం ఓట్లు
హెచ్ఎంపాడు	29	11,569	10979	0	22,548
వెలిగండ్ల	34	14129	13237	0	27,366
సీఎస్‌పురం	43	16881	16324	4	33,209
కనిగిరి	84	35687	34939	13	70,639
పీసీపల్లి	39	14499	13593	1	28,453
పామూరు	68	25148	25432	0	50,580
మొత్తం	297	117913	114864	18	2,32,795

నారుమళ్ల పెంపకంలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

పామూరు: పొగాకు సాగుచేసే రైతులు పొగాకు నారుమళ్ల పెంపకం, పొగాకు నాట్లలో యాజమాన్య పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలని కనిగిరి వేలం కేంద్రం నిర్వహణాధికారి పీకే వీరభద్ర అన్నారు. మండలంలోని ఇనిమెర్లలో శనివారం పొగాకు నారుమళ్ల పెంపకం, పొగాకు నాట్లలో యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నీటి వసతి ఉన్న చోటే సాగుచేయాలని, ఈ ఏడాది మంచి గిట్టుబాటుధర వస్తుందన్నారు. వీరభద్ర, ఎస్‌జీఓ కోటేశ్వరరావు, జి.వెంకటేశ్వర్లు, షారుక్‌బాషా, ఉపసర్పంచ్ బొమ్మన శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే వేగవంతం చేయాలి



జామాయిల్ తోటను పరిశీలిస్తున్న ఆర్డీఓ

సీఎస్‌పురం (పామూరు): మండలంలో భూముల రీసర్వే పనులను వేగవంతం చేయాలని కనిగిరి ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆర్డీఓ.. సర్వేయర్లు, వీఆర్‌లతో సమావేశమయ్యారు. రీసర్వేలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు, పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. రీసర్వేచేసే గ్రామాల్లో ప్రతి సర్వేనంబర్‌లోని భూమిని విధిగా రీసర్వేచేసి సర్వేనంబర్, విస్తీర్ణం, భూమి యజమానుల పేర్లలో పొరపాట్లులేకుండా చూడాలన్నారు. తహసీల్దార్ షేక్.నాగూర్‌మీరా, డీఏవో బి.జయవర్ధన్‌రెడ్డి, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ రవికుమార్, వీఆర్‌వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

జామాయిల్‌తోట పరిశీలన

బెంగుళూరు, కడప, విజయవాడ రోడ్డులో నష్టపరిహారం చెల్లింపుపై అగ్రహారానికి చెందిన రైతు ఆశం రామయ్య లోకాయుక్తలో ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీఓ జాన్ ఇర్విన్ క్షేత్రస్థాయిలో జామాయిల్ తోటను పరిశీలించారు. తోటయజమాని తాము 400 జామాయిల్ చెట్లను కోల్పోతుంటే తక్కువ చెట్లకు పరిహారం వచ్చిందని చెప్పగా..ప్రతిపాదిత రోడ్డు ప్రాంతంలో 230 చెట్లు ఉన్నట్లు వారు లెక్కించారు. దీనిపై నివేదికను కలెక్టర్‌కు పంపనున్నట్లు తెలిపారు.